## అదుపుతప్పితే అంతే...



రోడ్డు పక్కన ప్రమాదకరంగా బావి ఇదే

కళ్యాణదుర్గం: మండల పరిధిలోని దురదకుంట-వెంకటంపల్లి మధ్య ప్రధాన రహదారి పక్కన వ్యవసాయ బావి ప్రమాదాలకు నిలయంగా మారింది. ఈ బావికి చుట్టూ వున్న చెట్లను ఇటీవలే తొలగించడంతో తరుచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ఇటీవలే సైకిల్‌పై వెళుతున్న ఓ వ్యక్తి అదుపు తప్పి బావిలో పడ్డాడు. బావిలో నీరు వుండడంతో ప్రాణాపాయం నుంచి బయట పడ్డాడు. బావికి రక్షణ గోడను నిర్మాంచాలని ప్రజలు కోరుతున్నారు.

# కనిపించని గురుపూజోత్సవం

కళ్యాణదుర్గంటౌన్, సెప్టెంబర్ 5 (ఆన్‌లైన్): జన్మ నిచ్చినది తల్లి దండ్రులైనా.. జ్ఞాన, భాషలకు యతి ప్రాసయ్యై భవ, గమ్యములకు బాట వేసిన గురువును తస్మశ్రీ గురువే నమః అంటూ పూజించడం అనవాయితీ. అలాంటి గురుపూజోత్సవాన్ని దుర్గం ఉపాధ్యాయులు జరుపు కోలేక తమ తమ కార్యక్రమాలకే అంకితమయ్యారు. అధ్యాపక వృత్తి అంటె ఎంతో వున్నతమైనదిని చాటి చెప్పడానికే సర్వేపల్లి రాధాకృష్ణన్ తన పుట్టిన రోజైన సెప్టెంబర్ 5ను ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించాలని 1962లో సూచించారు. ఆ మేరకు దేశ వ్యాప్తంగా సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటూ గురువులను సత్కరిస్తున్నారు. ఉపాధ్యాయునిగా విద్యారంగంలో అడుగు పెట్టి, దేశ అత్యున్నత పదవిని అధిష్టించిన సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినోత్సవం అయిన టీచర్స్‌డేని కళ్యాణదుర్గంలో జరుపుకోక పోవడం శోచనీయమని పలువురు విద్యావంతులు వాపోతున్నారు. ప్రతి ఏటా సెప్టెంబర్ 5న మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో గురుపూజోత్సవాన్ని ఘనంగా నిర్వహించేవారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులను సత్కరించడం, సర్వేపల్లి రాధాకృష్ణన్ సేవలను కొనియాడడం లాంటి కార్యక్రమాలు చేపట్టే వారు. అయితే ఆదివారం నిర్వహించాల్సిన గురుపూజోత్సవ వేడుకలు జరగక పోవడంతో కొందరు ఉపాధ్యాయులే ఆవేదన వ్యక్తం చేశారు.

**సెప్టెంబర్ 5న జరుపుకోలేక పోయాం ... మరో సారి జరుపుతాం**

ఎంఈవో కుళ్ళాయప్ప

గురుపూజోత్సవాన్ని సెప్టెంబర్ 5న జరుపుకోలేక పోయాం కొందరు ఉపాధ్యాయులకు అవార్డులు వచ్చినందున, వారిని సత్కరించడంతో పాటు టీచర్స్‌డేని మరికొన్ని రోజుల తరువాత జరుపుకుంటామని ఎంఈవో కుళ్ళాయప్ప తెలిపారు.

ఏది ఏమైనా గురువులకే గురువైన సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినోత్సవాన్ని జరుపుకోక పోవడం అటు విద్యార్థులను, ఇటు మేధావులను ఆవేదనకు గురి చేసిందనడంలో ఎలాంటి సందేహం లేదు.

**కుందుర్పిలో...**

కుందుర్పి, సెప్టెంబర్ 5 (ఆన్‌లైన్): ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చి విద్యారంగానికి విశేష కృషి చేసిన భారత రత్న మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినం సందర్భంగా ప్రతి ఏటా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించడం ఆనవాయితీ ఇందులో భాగంగా ఆదివారం రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. అయితే కుందుర్పి మండలంలో మాత్రం ఏ ఒక్క ప్రభుత్వ ఉపాధ్యాయుడు కూడా ఉపాధ్యాయ దినోత్సవాన్ని గౌరవించక పోవడం శోచనీయం. కనీసం మండల విద్యాశాఖ అధికారైనా ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహిస్తారని మండల ప్రజలు భావించారు. అయినా ఆయన కూడా ఉపాధ్యాయ దినోత్సవాన్ని మరిచి పోయినట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా ఆదర్శ ప్రాయుడైన సర్వేపల్లి రాధాకృష్ణ సేవలకు గుర్తింపుగా జరుపుతున్న ఉపాధ్యాయ దినోత్సవాన్ని కుందుర్పిలో నిర్వహించక పోవడంపై స్థానిక ఉపాధ్యాయుల వైఖరిని మండల ప్రజలు తప్పుపడుతున్నారు

'దుర్గం' ఉప సర్పంచ్ ఉద్వాసనకు...

# ఊపందుకున్న రాజకీయం?

కళ్యాణదుర్గం, సెప్టెంబర్ 5 (ఆన్‌లైన్): కళ్యాణదుర్గం మేజర్ గ్రామ పంచాయతీ ఉపసర్పంచును ఉద్వాసన పలికేందుకు దుర్గంలో రాజకీయం ఉపందుకుంది. ఈ మేరకు పక్షం రోజులుగా అధికార పార్టీకి చెందిన నాయకులు తమ పావులను కదుపుతున్నారు. ఉపసర్పంచ్ శర్మాస్‌వలిని పదవీచ్యుతుడిని చేయడానికి గత ఆరు నెలల క్రితమే పథకం రూపొందించి అమలులో విఫలమయ్యారు. అయితే మరోసారి గత నెల 28వ తేదీన ఉపసర్పంచు ఉద్వాసన కోరుతూ మెజారిటీ వార్డు మెంబర్లు ఆర్డీవోకు ఫిర్యాదు చేశారు. వీరి ఫిర్యాదు మేరకు ఆర్డీవో ఈ నెల 13వ తేదీన జరిగే అవిశ్వాస తీర్మాణానికి సభ్యులంతా తప్పని సరిగా హాజరు కావాలని ఆర్డీవో నోటీసుల ద్వారా ఆదేశాలు జారీ చేసినట్లు విశ్వసనీయ సమాచారం. మేజర్ గ్రామ పంచాయతీలో 10మంది కాంగ్రెస్ పార్టీ సానుభూతి పరులుండగా, ఎనిమిది మంది టీడీపీ సానుభూతి పరులున్నారు. వీరితో పాటు ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు వార్డు మెంబర్లుగా కొనసాగుతున్నారు. గతంలో టీడీపీ సానుభూతి పరులుగా వార్డు ఎన్నికల్లో గెలుపొందిన ఇద్దరు వార్డు మెంబర్లు, సర్పంచు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడంతో పంచాయతీ కార్యవర్గంలో కాంగ్రెస్ పార్టీకి బలం పెరిగింది. మేజర్ గ్రామ పంచాయతీ కార్యవర్గంలో టీడీపీ సానుభూతి పరుల హవాను తగ్గించాలన్న ఉద్దేశ్యంతోనే ఉపసర్పంచు పదవికి ఎసరు పెట్టినట్లు ఇరు పార్టీకు చెందిన కొందరు సభ్యులు బాహాటంగా చెప్పుకుంటున్నారు. ఇది ఇలా వుండగా ఉద్వాసన పలకక ముందే కాంగ్రెస్ పార్టీలో ఆ పదవిని ఆశించే వారి సంఖ్య అధికంగానే వుంది. ముఖ్యంగా జీయావుద్దీన్, దేవపుత్ర పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయంటూ ఆ పార్టీ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి.

# సీపీఐ సీనియర్ నాయకుడు గోవిందప్ప మృతి

కుందుర్పి/కళ్యాణదుర్గంటౌన్, సెప్టెంబర్ 5 (ఆన్‌లైన్): సీపీఐ మండల సీనియర్ నా యకుడు, మాజీ సర్పంచు బీటీ గోవిందప్ప(85) అనారోగ్య కారణాల వల్ల ఆదివారం బెస్తరపల్లి గ్రామంలో కనుమూశారు. ఈ విషయం తెలుసుకున్న సీపీఐ జిల్లా, తాలుకా సీనియర్ నాయకులు ఎంఈవో రమణ, బంగి ప్రతాప్, ఎండీ సంజీవప్ప, హరిదాసు, గిరిజ, బీకేగోపాల్ తదితరులు భౌతిక కా యాన్ని సందర్శించి నివాళులర్పించా రు. సీపీఐ పార్టీ నిర్మాణం, ఉద్యమాల్లోను, హక్కుల పోరాటాల్లోను గోవిందప్ప చేసిన కృషిని మరువలేనివని సీపీఐ నాయకులు తెలియజేశారు. తాలుకాలోనే మొట్టమొదటి సారిగా కుందుర్పి మండలం బెస్తరపల్లిలో సీపీఐ పోరాటానికి బీజం పడిందన్నారు. బెస్తరపల్లి సర్పంచుగా, సీపీఐ మండల కార్యదర్శిగా పేదల పక్షాన నిలిచి ఎన్నో భూ పోరాటాలు నిర్వహించారని కొనియాడారు. ఆయన మృతి సీపీఐకి తీరని లోటని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో ఉత్పన్నమయ్యే వివిధ రకాల సమస్యలను కోర్టులకు, పోలీస్ స్టేషన్ల వరకు వెళ్లనీయకుండా గ్రామంలోనే అందరికీ ఆమోద యోగ్యంగా తీర్పులు చెప్పేవారని వారు తెలియజేశారు. అనంతరం సాయంత్రం బెస్తరపల్లి గ్రామంలో పార్టీ కార్యకర్తల కన్నీటి వీడ్కోలు పలికారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి సీపీఐ నాయకులు, కార్యకర్తలు ఆయన అంత్యక్రియలకు హాజరయ్యారు.

# అంకితభావంతో ఉపాధ్యాయ వృత్తికి న్యాయం చేయాలి


విశ్రాంత ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న ఎంఈవో, ఉపాధ్యాయులు

బెళుగుప్ప, సెప్టెంబర్ 5 (ఆన్‌లైన్): గురుతర బాధ్యతలను తెలియజేసి సేవలందించిన డాక్టర్ సర్వే పల్లి రాధాకృష్ణను ఆద ర్శంగా తీసుకుని అంకి త భావంతో ఉపాధ్యా య వృత్తికి న్యాయం చేయాలని ఎంఈవో వెంకటస్వామి పేర్కొన్నారు. బెళుగుప్ప ఎంఆర్‌సీలో ఆదివారం ఉపా . ధ్యాయ దినోత్సవా న్ని మండల ఉపా ధ్యాయులు ఘనం గా జరుపు కున్నారు. విశిష్ట సేవ లందించి సమాజంలో ఉపాధ్యాయ వృత్తికే వన్నెతెచ్చిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి ప్రత్యేక పూజ లు నిర్వహించి ఆయన చేసిన సేవల ను ఎంఈవో, ఉపాధ్యాయులు కొని యాడారు. కార్యక్రమంలో బెళుగుప్ప ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయ డు శివానంద, ఎంఆర్‌పీ వెంకటేశులు, ఉపాధ్యాయులు సిద్దన్న, శ్రీనివాసులు, నాగరాజు, రామసుబ్బారెడ్డి, అడవిరాజు, తదితరులు పాల్గొన్నారు. బెళుగుప్పకు చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు ఎర్రిస్వామిని ఎం ఈవో, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.

# హలో ఆన్‌లైన్


విద్యుత్ సౌకర్యం లేని బెళుగుప్పలోని ఆర్డీటీ కాలనీ

ప్ర: బెళుగుప్పలోని ఆర్డీటీ కాలనీలో 38 ఇళ్ళు నిర్మించారు. విద్యుత్ సౌ కర్యం లేక రెండు నెలలుగా ఇబ్బందు లు ఎదుర్కొంటున్నాం. పరిష్కరించండి..?

సరోజమ్మ, ఆర్డీటీ కాలనీ, బెళుగుప్ప

జ: ఈ సమస్యను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటికే విద్యుత్ స్తంభాలు కూడా తెప్పించి అందుబాటులో వుంచాం. త్వరలో విద్యుత్ లైన్ లాగి పరిష్కరిస్తాం.

జయకృష్ణ, ట్రాన్స్‌కో ఏఈ, బెళుగుప్ప

ప్ర: గుండ్లపల్లి ఎస్సీ కాలనీకి ప్రత్యేకంగా చౌకధాన్యపు డిపో ఏర్పాటు చే యాలని ప్రజాపథంలో విన్నవిం చాం. ఇంత వరకు చర్యలు తీసుకోలేదు...?

**ఆంజనేయులు, గుండ్లపల్లి, బెళుగుప్ప మండలం**

జ: కార్డుల వివరాలతో కూడిన నివేధికలను ఆర్డీవోకు పంపించాల్సి వుంది. నివేధికలు అందించి అను మతి రాగా నే ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం.

గోవిందరాజులు, రెవెన్యూ సూపరిండెంట్, బెళుగుప్ప

ప్ర : నక్కలపల్లిలో పశువుల కోసం ఏర్పాటు చేసిన తాగునీటి తొట్టె వృ థాగా వుంది. నీటి సరఫరా చేసి సద్వినియోగ పరచడానికి చర్యలు తీసుకోండి...?

ప్రతాపరెడ్డి, నక్కలపల్ల,

జ: ఆర్డీటీ వారు ఈ తాగునీటి తొట్టెను ఏర్పాటు చేశారు. ఎత్తుగా నిర్మించడంతో పశువులు నీరు తాగేందుకు అనుకూలంగా లేదు. ఎత్తు తగ్గించి నీటి సరఫరాకు చర్యలు తీసుకుంటాం.

వెంకటలక్ష్మి, సర్పంచ్, నక్కలపల్లి.

(ఆన్‌లైన్, బెళుగుప్ప)

# మన బెళుగుప్ప మండలం

## గత వారం సమీక్ష


గుండ్లపల్లి క్రాస్ వద్ద బస్సుల కోసం రాస్తారోకో చేస్తున్న సమీప గ్రామస్థులు

**ఆగస్టు,30:** మండల కేంద్రమైన బెళుగుప్ప మీదుగా ఆర్టీసీ, ప్రయివేటు బస్సులు నడపాలంటూ గుండ్లపల్లి క్రాస్ వద్ద గ్రామస్థులు రాస్తారోకో నిర్వహించారు.

**ఆగస్టు,31:** బెళుగుప్ప ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు తిరుపతి ప్రాంతీయ విభాగం ఆధ్వర్యంలో వైజ్ఞానిక ప్రదర్శనశాలను ఏర్పాటు చేశారు. అంతరిస్తున్న జంతువులు, అడవులు, ఓజోన్ పొర తదితర అంశాలపై వివరించారు.

**సెప్టెంబర్, 1:** మండలంలోని పలు గ్రామాల్లో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. బెళుగుప్ప ఎర్రితాతస్వామి శాంతి దామంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, పెద్దలు గీతాపారాయణం చేశారు.

❖ డీఎస్పీ శివయ్య బెళుగుప్ప పోలీసు స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేశా రు.

**సెప్టెంబర్, 2:** దివంగత నేత వైఎస్ఆర్ వర్ధంతిని మండలలో ఘనంగా జరుపుకున్నారు. బెళుగుప్పలో వైఎస్ఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి నివాళులర్పించారు. విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు.

**సెప్టెంబర్, 3:** మండల ప్రత్యేక అధికారి అబ్దుల్‌మునాఫ్ తెలుగుదేశం పార్టీ నాయకులపై వివాదాస్పద వ్యా ఖ్యలు చేయడం మండిపడ్డారు. నిరసనగా సమన్వయ సమావేశాన్ని అడ్డుకుని కార్యాలయం ఎదుట బైఠాయించారు. ప్రత్యేక అధికారి సమావేశానికి రాకుండా వెనుదిరిగారు.

❖ తోడేళ్ళ దాడిలో తగ్గుపర్తికి చెందిన పామన్న అనే వ్యక్తి మృతి చెందాడు.

**సెప్టెంబర్, 4:** మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి తండాలో ఎన్‌పీఎం కూలీలకు బిల్లులు పంపిణీ చేశారు. 160మందికి ఐదు వారాల బిల్లులు రూ.5లక్షలు పంపిణీ చేశారు.

**సెప్టెంబర్, 5:** మండల కేంద్రమైన బెళుగుప్పలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా జరుపు కున్నారు. సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిరవహించి విశ్రాంతి ఉపాధ్యాయుడు ఎర్రిస్వామిని సన్మానించారు.

(ఆన్‌లైన్, బెళుగుప్ప)